శ్రీ షిర్డీ సాయిబాబా | ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: ఆదర్శ గృహస్థ జీవనం
నూతన సంవత్సరపు ప్రత్యేక సంచిక

సంపుటి: 01 సంచిక: 06
02-January-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మన కందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/speeches/BharadwajaMaster12thApril2008.mp3

శ్రీ భరద్వాజ మాస్టారి ఆరాధన రోజు శ్రీ సార్ భరద్వాజ మాస్టరు – అమ్మగారు ల ఆదర్శ దాంపత్యం గూర్చి ఆ రీతిగా మన జీవించుటకు ప్రేరణను ఇచ్చే సూచనలను అందచేసిన సందేశం.

**వాగార్ధావివ సంపృక్తౌ వాగర్ధ ప్రతిపత్తయే - జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ**

## సాధన: ఆదర్శ గృహస్థ జీవనము

శ్రీ మాస్టారు "సాయిప్రబోధామృతము" లో మన పెద్దలు ఏర్పరిచిన నాలుగు ఆశ్రమాలను వివరిస్తూ పటిష్ఠమైన బ్రహ్మచర్యాశ్రమము, ఉన్నతమైన గృహస్థాశ్రమము; సహజమైన వానప్రస్థ, సన్యాసాశ్రమాలకు ఎలా దారి తీస్తాయో తెలుపుతారు. బ్రహ్మచర్యాశ్రమంలో కృత్రిమ బిగింపులు లేని ధర్మాచరణ, శారీరక, మానసిక దారుఢ్యాలను సముపార్జించడము, అందరిలోని చైతన్యాన్ని గుర్తించే 'నేను' విస్తరణలను వివరిస్తారు. వీటన్నిటి మూర్తి భావము మనం శ్రీ సార్ లో చూడవచ్చు.

శ్రీ సార్ "గురుస్తుతి" పుస్తకం లో వ్రాసిన సార్ చిన్నప్పటి సంఘటనలు

- ఎదురింటిలో విపరీతమైన జిల వున్న పెద్దావిడ ఆర్తి తీర్చి వైద్యం చేయించడం
- సార్ కాలేజికి ఎక్జామ్ కు వెళుతుండగా కాలిలో ముల్లు దిగి వెల్లువవుతున్న స్త్రీ యొక్క ఆపద నివారించుటకు తన అవసరాన్ని (ఎక్షమ్ ను) కూడా ప్రక్కన పెట్టడం
- దేవాలయ పునరుద్దరణ మరియు వరద బాధితుల సహాయ నిధి సేకరణలు


శ్రీ సార్ కు గల 'నేను' విస్తరణను, నిస్వార్ధంగా అందరిలోని భగవంతుని సేవను ప్రతిబింబిస్తే

- అన్యాయంగా కూరల బండివానికి నష్టం చేసిన వ్యక్తి నీ ఎదిరించి సంస్కరించటం
- భార్యను అమానుషంగా ఆమె వస్త్రాలను సైతం పట్టించుకోకుండా కొడుతున్న వ్యక్తిని ఎదిరించటం

సార్ యొక్క ధర్మ నిష్టను, ఆధాత్మిక ముసుగులో అసక్తులుకాని శారీరక మానసిక దారుఢ్యాన్ని తెలుపుతుంది.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గస్వామి

ఇట్టి స్వస్థతతో కూడిన ధర్మాచరణ వల్ల సార్ కు స్త్రీల పై కలిగిన గౌరవభావం, దృష్టిలో ఔన్నత్యము శ్రీ సార్ వ్రాసిన లెటర్లలో “కామాన్ని ఏ విధంగా ధర్మమనే వెలుగులో మాత్రమే చూడాలో వ్రాసినవి” ప్రతిబింబిస్తాయి. శ్రీ భరద్వాజ మాస్టారు సాయి ప్రభోదామృతములో వ్రాసినట్లు స్వస్థమైన మనస్సులకు ఇప్పటి అశ్లీల సాహిత్యం, వాటి ఆలోచనలు ఎంతటి జుగుప్సాకరమూ తెలుస్తుంది అనేది శ్రీ సార్ ఆచరణలో కానీ, వ్రాసిన లెటర్లు, సన్నిహితులకు వాచా చేసిన సూచనలు, హెచ్చరికలలో ఎంతగానో ప్రతిబింబిస్తాయి. ఇట్టి అవగాహన, ధర్మాచరణ, చైతన్య విస్తరణ వల్లనే శ్రీ సార్ వివాహ విషయంలో లౌకిక ప్రయోజనాలను, లేదా ఆ వయస్సుకు ప్రభావమయ్యే ఆలోచనలను ధనాన్ని, కోరికలను, గొప్పను మొ|| వి ప్రధానంగా కాక దైవీ లక్షణాలైన కృతజ్ఞత, ఉత్తమ జీవనానికి సానుకూలత మొ || వానిని ప్రధానంగా కల్గి ఎంతో త్యాగాన్ని సైతం వహించి ఆచరించారు, జీవించారు.

శ్రీ మాస్టారు వివరించినట్లు గృహస్థాశ్రమంలో అనవసరపు ఆర్భాటాలకు తావివ్వక పోవటమే కాక ఎట్టి ఆర్భాటానికి తావివ్వక అత్యంత సామాన్య జీవితంతో తృప్తి చెంది అలా జీవించగా మిగిల్చిన ధనాన్ని, సమయాన్ని, శ్రమను సర్వ జీవులలోని భాగవత్సేవకు ముఖ్యంగా శ్రీ స్వామివారి భక్తుల సేవకు తన పర భేదం లేకుండా విస్తరించారు, వెచ్చించారు. శ్రీ మాస్టారు వాన ప్రస్థాశ్రామంలో తెలిపిన చైతన్య విస్తరణ శ్రీ సార్ కు గృహస్థాస్రమం లోనే వ్యక్తమవటం మనం గుర్తించవచ్చు. “భాన్ధవాన్ శివ భక్తాస్చ” అన్న విధంగా శ్రీ స్వామి భక్తులను బంధువులకంటే ఎక్కువగా ప్రేమించి ఆసరా కల్పించటం కూడా శ్రీ సార్ దంపతులుకే చెల్లింది. శ్రీ సార్ భరద్వాజ మాస్టారు పరిచయమైన నుండి సార్ “బాబా” కి వెచ్చించిన సమయం చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. సార్ కు గల సత్వగుణ ప్రాబల్యం సు-సంస్కారాలను తెలుపుతాయి.

శ్రీ మాస్టారు సార్ అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానంగా మహాత్ములను దర్శించమన్నాక ఎందరో మహాత్ముల ప్రత్యేక దర్శనం, ఆశీస్సులు, శ్రీ సార్ కు ఎలా కలిగాయో మనం “శ్రీమాష్టారి భోదామృతం” లో చూడవచ్చు. అట్టి ఆశీస్సులు కలగటానికి శ్రీ సార్ కు శ్రీ భరద్వాజ మాష్టారి వాక్కు, సూచనలపై విశ్వాసమే కాక, సార్ కు గల ఉత్తమ సంస్కారాలు కూడా కారణాలు అనిపిస్తాయి. మాష్టారు ధ్యానం అభ్యసించ మన్నాక, బాబాకు సమయం ఇమ్మన్నాక రోజు 3 గం|| ఉదయం (6 గం || - 9 గం||) పటాల వద్ద ఏకాంతంగా కూర్చొని మాష్టారు చెప్పినట్లు తనకు ఎక్కువగా వచ్చే ఆలోచనలు వ్రాయటం చేసారు. చిత్రమేమంటే శ్రీ సార్ కు ఎక్కువగా వచ్చే ఆలోచనలలో “బర్రెల గూర్చి, వాళ్లమ్మ గారు వడ్డీలు తిప్పే వ్యవహారం, సాటి లెక్చరర్ లతో వచ్చిన మాటలే” కాని కామపు ఆలోచనలు వచ్చినట్లు సార్ చెప్పలేదు. అంటే అవి అప్పటికే శ్రీ సార్ ధర్మమనే వెలుగులో హరింప చేసారనిపిస్తుంది. సార్ స్పీచ్ లో చెప్పినట్లు వివాహానంతరం ఉత్తమ సంతానానికి క్రీడగాను, సడలింపుగాను బ్రహ్మచర్యాన్ని అవలంబించడం శ్రీసార్ అభ్యసించారని, ధర్మాధర్మాల విచక్షణ, ధర్మమే భగవంతుడనే విశ్వాసము ద్వారా అది సులభంగా సాధించారని సార్ ఆచరణ, letter ల ద్వారా తెలుస్తుంది.


శ్రీ సార్ కు భగవత్ అనుభూతికి గల తీవ్రత “బర్రెలు వెంటనే అమ్మివేయటం, వాళ్లమ్మ గారు వడ్డీలు ఇచ్చినవారికి ఇంక నేను మిమ్మల్ని అడగను మీరు ఇవ్వదలచు కొన్నది ఇవ్వటమే అని వదిలేయటం, సార్ సహోపాధ్యాయులతో కబుర్లు తప్పించుకోటానికి ఏకాంతాన్ని ఆశ్రయించడం” తెలుపుతుంది.

అప్పటిలో సుమారు 3 సం || సార్ టైం టేబుల్ సార్ కార్యదీక్షను తెలుపుతుంది.

- ఉదయం 6-9 గం || ధ్యానం,



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

- మద్యాహ్నం 1-2 గం || స్కూల్ లో పిల్లలతో సత్ సంగం
- సాయంత్రం 6-8 గం || ఇంట్లో,
- రాత్రి 9-11 గం|| గుడి లో సత్సంగం


దీని ద్వారా సార్ సాధించిన నిరామయ స్థితి శ్రీ పూండి స్వామి ఆశీస్సులుగా వ్యక్తమై ఉదయం 6గం|| నుండి 9 గం || వరకు బాహ్య ప్రపంచం తెలియక తలుపు తట్టితే కాని తెలియకపోవటం మొ ||వి వారి మానసిక పరిశుద్ధతను తెలుపుతాయి. వీటితో పాటు సాయి మందిర నిర్మాణాలకు విద్యానగర్ లో, కలిచేడులో సార్ చేసిన సేవ వారి నిష్కామకర్మకు నాంది అయి తర్వాత కాలంలో గొలగమూడిలో సార్ నిర్మించిన ఎందరో భక్తులకు, విద్యార్థులుకు, అనాధులకు, ఆశ్రితులకు ఉపయోగపడే నిర్మాణాలకు రూపు నిచ్చాయి. ఆ కాలం నుండే శ్రీ సార్ సమయపాలన, అంకిత పరిశ్రమ, శ్రీ సార్ కు భగవత్ గతంగా వచ్చిన ఆయాసానికి గొలగమూడి ఆవాస నియమం పాటించడం కాని, అవధూత లీల రచన సమయములో సల్పిన మానవాతీత కృషి కాని శ్రీ సార్ స్వార్ధాన్ని, మానవ సహజ బలహీనతలను దాటి సమయమంతా భగవద్దత్తంగా జీవించడం చేసాకనే శ్రీ సార్ పాటించిన బ్రహ్మచర్యాన్ని సద్ధర్మనిష్టను, అందరిలోని దైవాన్ని గుర్తించిచేసే పరోపకారాని కార్యదీక్షలను, దానికి తగు రీతిన సాధించిన మానసిక శారీరక శిక్షణ, దారుఢ్యాన్ని తెలుపుతాయి. ఈ కాలంలో శ్రీ సార్ ఆరతి, ధ్యానం మొదలగు సమయాలలో సార్ కు “Live at the Present Moment” కు వ్యతిరేకంగా వచ్చే తన ఆలోచనలు వివరణ బట్టి అవి కేవలం నిష్కామకర్మకు సంబంధించినవి మాత్రమే అనే సార్ మానసికస్థితిని ప్రతిబింబిస్తాయి. అంతేకాక వీటన్నింటిలో శ్రీ అమ్మగారి సహకారం ఎంత వుందో మనం ఈ సంచికలోని వివరించుకునే అనుభవంలో చూస్తాము. అలా కూర్చటం శ్రీ సార్ సాధనకు శ్రీ స్వామికృప కాగా అట్టి ఆదర్శ దంపతులను దర్శించుకోవటం వారి సాహచర్యం కొద్ది కాలమైనా పొందటం మన మహాభాగ్యమే.

శ్రీ సార్ సాధించిన ధర్మనిష్ట, పరోపకారజీవన విధానం, దశాబ్దాల పాటు మరుగు లేని వారి గృహస్థ జీవనము మనకు గృహస్థ జీవనాదర్శాలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తాయి. కేవలం లేదా ముఖ్యంగా స్వార్ధ, కామ సంతృప్తికే వివాహం అనే భయంకరమైన భ్రమలోని మన లాంటి వారెందరికో శ్రీ మాస్టారు “సాయి ప్రభోదామృతంలో” వ్రాసినట్లు చైతన్య విస్తరణకు మన లోని ‘నేను’ అనే అహాన్ని బ్రద్దలు కొట్టి దాని నిజతత్వాన్ని గుర్తించే సాధనంగా అందరిలోని భగవత్ చైతన్య తత్వాన్ని ‘నేను’ గా గుర్తించిన విస్తారణగా, స్వార్ధ ప్రయోజనాలను పూర్తిగా ప్రక్కకునెట్టగల ఆశ్రమ ధర్మం గా, అనుభూతిని ఆచరణలో ప్రతిబంబించగల వానప్రస్థ, సన్యాసాశ్రమాల సారంగా శ్రీ సార్ జీవితం మనకు గోచరిస్తుంది. శ్రీ సార్ తన స్వంత ఇంటినే తరచుగ వచ్చి ఉండే భక్తుల ఆవాసానికి, సాయి సుబ్రహ్మణ్యం వివాహానంతర నివాసానికి భాగం చేసి ఇచ్చిన సందర్భంలో కాని, సాయి మాస్టర్ నిలయం లో శివరత్నం మొ ||గల కొందరి సంవత్సరాల నివాస సౌలభ్యం ఏర్పరచడంలో కాని, స్వామి కోసం ప్రధానంగా వచ్చి సార్ సాంగత్యం ప్రభావాన్ని రుచి చూచి మరల లేని భక్తులకు రోజులో 10 గం|| పైగా (కనీస అవసర సమయం తప్ప ఇక మొత్తం) సమయం దశాబ్దాలు కేటాయించడం సార్ త్యాగ నిరతిని తెలుపుతుంది. దీనికి శ్రీ అమ్మగారు కూడా సంపూర్ణంగా సహకరించటం, శ్రీ సార్ యొక్క ప్రతి మార్పు గమనిస్తూ సార్ కార్య సిద్ధికి సహకరించే విధం కూడా శ్రీ సార్ మాటల లోనే శ్రీ సార్ వ్రాసిన letterలో చూడవచ్చు. అలా సాధించిన చైతన్య స్థితిలో శ్రీ సార్ ఎందరికో ఇచ్చిన శిక్షణ మనలో ఎందరో అనుభవించటం శ్రీ స్వామి కృప.

శ్రీ సార్ మానసిక ధర్మాచరణ గూర్చి సాయినీ, నియమ పాలన గూర్చి సాయి, ప్రసాదు, నగేష్, శివ మొ || ఎందరినో తగిన అనుభవాలను ప్రసాదించి నడిపించిన పైనం, విద్యుక్త ధర్మ నిర్వహణ గూర్చి, ధర్మబద్దమైన స్వార్జనతో మాత్రమే భగవత్



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

అర్పితమయ్యే నివేదన గూర్చి శ్రీమాస్టారి వివరణకు (కొంతైనా)తగినట్లుగా ప్రసాద్, శివరత్నం, వేణు సార్, నగేష్, సాయి మొ|| ఎందరినో దివ్యభావాలతో జీవింప చేయటం శ్రీ సార్ యొక్క సర్వగత చైతన్య దివ్య స్థితినీ శ్రీస్వామివారు సూచించినట్లు “చెడిపోయిన తాళా బుర్రలు రిపేర్” చేసిన విధంగా అందరి లోపాలను సరిచేయగల సర్వసమర్ధతను అప్పటికి, ఇప్పటికి తెలుపుతాయి. ఆదిగా గల మహర్షుల గృహస్థ జీవనం నుండి, ఎందరో గృహస్థ భక్తుల జీవనాలే కాక ఇప్పటి శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్, శ్రీ దర్గా స్వామివారు, శ్రీ తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి గారు, శ్రీ శివానంద మూర్తి గారు, శ్రీ చాగంటి కోటేశ్వర రావుగారు, శ్రీ సామ వేదం షణ్ముఖ శర్మ గారు మొ|| ఎందరో జీవితాలు మనకు గృహస్థాస్రమ ఆదర్శాన్ని, ఔన్నత్యాన్ని తెలుపుతుండగా శ్రీ సాంగత్యం ద్వారా ప్రసాదించిన అవగాహన, సంస్కరణలను మనం సద్వినియోగం చేసుకొని సార్ కు భగవంతునికి అత్యంత సన్నిహితులుగా, తృప్తికరంగా నడిపించమని ప్రార్థిస్తూ ..                -మీ సాయి.

### ఆదర్శ దాంపత్యం: సార్ – అమ్మ గార్ల అనుబంధం

శ్రీ సార్ వాళ్ళ మేనమామ సార్ నాన్నగారికి వారి కుటుంబానికి చేసిన సహాయం దృష్టిలో ఉంచుకొని కృతజ్ఞతగా వారి మేనమామ కుమార్తెను (ఇక ముందర ‘అమ్మగారు’ అని సంబోదిస్తాము) వివాహం చేసుకొనుటకు సార్ నిశ్చయించుకున్నారు. ఈ నిశ్చయం ఎట్టి లౌకిక ప్రయోజనాలను ఆశించి కాక దైవ లక్షణాలను ప్రతిబింబిస్తూ జరిగింది. కానీ సార్ తల్లిగారు, అన్న దీనికి వ్యతిరేకించి వారి దృష్టిలో టీచర్ గా పనిచేస్తున్న సార్ కు చదువుకున్న అమ్మాయి వస్తే ఇటు ఇంట్లో ఉండటం, అటు జాబు చేస్తుందని భావించారు. ఆ విషయమై వినకుంటే సార్ కు ఆస్తి పంపకంలో కూడా అవకాశముండదని అన్నారు. కానీ శ్రీ సార్ తన మనస్సాక్షికి కృతజ్ఞత వంటి ఉన్నత భావాలకు విలువ నిస్తూ అమ్మగారిని వివాహమాడారు. సార్ వివాహం సుమారు 1967 సంవత్సరంలో జరిగింది.


పెళ్ళికి ముందు అమ్మగారు వల్ల ఇంట్లో ఎంతో గారాబంగా పెరిగారు. సార్ తో వివాహమ్యాక అమ్మగారికి ఎన్నో కష్టతరమైన బాధ్యతలు నిర్వహించాల్సి వచ్చింది. అప్పటికి సార్ ఉద్యోగ రీత్యా కలిచేడులో ఉండేవారు. దాదాపు 7 సంవత్సరాలు సార్, అమ్మగారు నివాసం చేసారు. అప్పుడు శ్రీ సార్ వాళ్ళ తల్లిగారు సార్ తోనే ఉండేవారు. వారికీ అమ్మగారు ఎన్నో సేవలు ఎంతో ఓపికగా చేసేవారు. సార్ తల్లిగారికి అమ్మగారు చదువుకోని పిల్ల అని, పైగా తన ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకున్నాడని చులకన భావన ఉండేది.

అమ్మగారు ఎంతో ఓరిమి, శ్రద్ధతో వడ్లు దంచి బియ్యం చేసి అన్నం వండటం, బర్రెల పోషణ మొ|| చూడటం ఇంట్లో అందరి బట్టలు ఉతకటం సార్ అమ్మగారికి కావలసినవన్నీ చేస్తుండటం, ఇలా చేస్తూ అమ్మగారికి టిఫిన్ తినటం 11 గంటలకి అన్నం 3 గంటలకి అయ్యేది. సార్ కూడా వాళ్ళ అమ్మగారిని సముదాయించడానికి అప్పుడప్పుడు అమ్మగారి తప్పు లేకున్నా అమ్మగారిని తిడుతున్నట్లు మాట్లాడాల్సి వచ్చేది. సార్ కూడా దానికి బాధపడేవారు. అమ్మగారిని “మీరు మీ అత్తగారికి కానీ, సార్ కు కానీ చెప్పచ్చు కదా!” అంటే “వినకుండా తగువు పెట్టుకుంటే అయన బాధపడతారు” అన్నారు. ఉత్తమమైన సహజ సంస్కారం ఎంతో కృత్రిమ జీవనంలోని మనకు ఎలా వంటబడుతుంది. అయితే అమ్మగారు బాధపడి సార్ పై కోపగించు కోవటం వ్యతిరేకించటం బదులు సార్ తల్లిగారికి నచ్చ చెప్పలేక, అమ్మగారి కష్టం చూడలేక బాధ పడుతుంటే అమ్మ గారే ‘ఎందుకు ఇలా బాధ పడేది? అత్తయ్యగారి ముందు నన్ను ఒకటి రెండు మాటలను అంటే, ఆవిడ సంతృప్తిగా ఏమనకుండా ఉంటారు. నీవు నిజంగా తిట్టట్లేదు కదా!’ అని సముదాయించేవారు. ఇది ఎంతటి ఉదాత్త గుణమో, అట్టి దంపతులు ఎంత అరుదుగా తారసిల్లుతారో మనం గుర్తించవచ్చు.

అమ్మగారు తరువాత కాలంలో వాళ్ళ అత్తగారికి కాలు విరిగి, మంచంలో ఉన్నప్పుడు చేసిన అనన్య సేవకు మాత్రం చివరకు ఆవిడ మనస్సు మారక తప్పలేదు. ఇదే రీతిన అమ్మగారు వాళ్ళ అమ్మగారికి, సార్ కు కూడా సేవ చేసుకున్నారు.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

కలిచేడు సాయి మందిర విగ్రహ ప్రతిష్ఠ ముందర పెద్ద సాయిబాబా ఫోటోను తీసుకువచ్చి సార్ వాళ్ళింట్లో పెట్టారు. సార్ అమ్మగారిని ఆరతులు ఇవ్వమన్నారు. అమ్మగారికి ఆరతులు చేస్తుంటే నిద్ర తూగు వస్తోందని నిలవ పచ్చళ్ళు (ఊరగాయలు) తినకూడదని మ్రొక్కుకున్నారు. భగవంతునికి సేవకై విస్తృత పుస్తక జ్ఞానం సంబంధం లేకనే, సంస్కార జనితమై ఎంతటి కఠోర నియమమైనా సిద్ధమే!

సార్ భరద్వాజ మాస్టారి వద్దకు వారం వారం వెళ్ళేవారు. అమ్మగారు భరద్వాజ మాస్టారి దగ్గరకు వెళ్లి వస్తే చాలా ప్రశాంతంగా ఉండటం గమనించి, ప్రోత్సహించి పంపించేవారు. ఒకరోజు అమ్మగారిని కూడా తీసుకెళ్ళినప్పుడు భరద్వాజ మాస్టారు అమ్మగారితో ఎలా ఉన్నారు అని అడిగి సార్ గూర్చి "మాట వింటారా?" అని అడిగారు. సార్ "నాకు ఇచ్చటికి రావటానికి డబ్బు లేకుంటే నా భార్య అప్పుడప్పుడు ఖర్చులకు ఇచ్చిన డబ్బులు ఉంచి ఇస్తుంది" అన్నారు. అమ్మగారు "శేషయ్యకు చదువు రావట్లేదని అయన అప్పుడప్పుడు దండిస్తారు" అని చెప్పారు. భరద్వాజ మాస్టర్ సార్ తో "ప్రపంచంలో అందరూ చదువు కున్నవారే ఉండరు. అందువలన పిల్లవాడిని కొట్టకు" అని సమాధాన పరిచారు. మాస్టారు శేషయ్యకు శాలువా కప్పారు. అప్పటి నుండి కొన్ని నెలల పాటు శేషయ్య ఉదయం 2 గంటలకు స్వామి మందిరం వెళ్లి సేవ చేయటం అనే మార్పు రావటం జరిగింది. శ్రీ స్వామివారిని సార్ అడగకనే స్వామి ఆశీస్సులు శేషయ్యకు ప్రసాదించక శేషయ్యలో మంచి మార్పు వచ్చింది.

సార్ తమ కష్టార్జితంతో కలిచేడులో మొదట పూరిల్లు, తరువాత రేకులిల్లు తరువాత మంచి మిద్దె ఇల్లు వెచ్చించి నిర్మించుకుని ఉంటున్నారు. సార్ కు ఆయాసం ఇబ్బంది శ్రీ వెంకయ్యస్వామి సన్నిధిలో తగ్గటం వల్ల గొలగమూడికి సార్ నిద్ర చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అమ్మగారు సార్ ను అనుసరించిన విధం అనూహ్యం, అద్వితీయం. శ్రీ స్వామివారి సందేశం అనుసరించి సార్ నిద్రకు గొలగమూడి వచ్చేవారు. అమ్మగారు ఒక సంవత్సరం వేచి చూసి ఇంక పిల్లలను చదివించడం, సముదాయించడం చేయలేనని గొలగమూడి వచ్చేసారు. అప్పుడు గొలగమూడిలో సార్ స్వామి సమాధి దగ్గర చిన్న స్థలములో స్వామి ఆజ్ఞ మేరకు పూరి గుడిసె వేసారు. ఇల్లు, వసతి ఏమీ చూసుకోకుండా సార్ ఆరోగ్యం ప్రధానమనుకుని అమ్మగారు రావటం ఎంతటి త్యాగమో, ఎంతటి ఆదర్శ గృహస్థ జీవితమో గుర్తించగలము.

గొలగమూడిలో వంటకు కమ్మలు కొట్టించుకుని పొయ్యి వెలిగించుకుని వంట వండటం, టాయిలెట్ సౌకర్యం కూడా లేకుండా జీవించవలసి రావటం, మంచి సొంత ఇల్లు వదలి ఇల్లు లేకుండా ఒక పూరింట్లో ఉండటం, వర్షాకాలంలో పాములు (నీటి) స్వేచ్ఛగా తరచూ ఇంట్లోకి వస్తూన్న ఏమాత్రం భయపడకుండా ఉండటం మొ|| ఎన్నో అత్యంత కష్టమనిపించేవన్నీ ఆ మహాసాధ్వికి భర్త సాంగత్యం, శ్రేయస్సు ముందు ఏమాత్రం కష్టమనిపించలేదు. పైగా తరువాత ఏనాడూ ఆ విషయమై సార్ ను ఒక్క మాట మాట్లాడలేదు.

సార్ స్వామి ఆదేశం పాటించి గొలగమూడిలో ఉండటంలో మరో ఆలోచన వస్తుందేమో అని కలిచేడులోని మంచి ఇల్లును ఎంత రేటుకైన రేటుకు అమ్మేయమని అమ్మగారే చెప్పారు. తర్వాత తాము కట్టుకున్న ఖర్చుకి 1/5 వంతుకి అమ్మేసారు. అమ్మగారిని ఈ విషయమై అడిగితే "ఇల్లు ఎందుకు? అయన బాగుండాలి కదా!" అన్నారు. అత్యాశ్చర్యమేమంటే కృత్రిమ జీవనం గడుపుతున్న మనకు ఇది సహజము, సమంజసము అనిపించదు. అనిపించినా ఇలాంటివి పాటించ సాహసించము!

ఒకసారి సుమారు 10 సంవత్సరాల వయస్సులో శేషయ్య తప్పిపోయినప్పుడు అమ్మగారు స్వామి వద్ద నిరాహారిగా రెండు రోజులు "శేషయ్య కనపడకుంటే నీవు లేనట్లే" అని వేడుకున్నారు. ఇంట్లో స్వామి పటం వద్ద ప్రార్థిస్తూనే నిద్ర పోయారు. కలలో అగ్నిగుండం జాజ్వల్యమాన వెలుగు కనపడితే అమ్మగారు ఇంక శేషయ్య దక్కడని బాధపడ్డారు. సార్ వచ్చాక కల విషయం చెబితే "ఇంకేం భయం, కంగారు పడనక్కరలేదు. శేషయ్య వచ్చేస్తాడు" అన్నారు. అట్లే మధ్యాహ్ననికి వచ్చేసాడు. నెల్లూరు వెళ్లి తప్పిపోయిన శేషయ్యను దైవికంగా ఎలా స్వామి చేర్చింది "గురుస్తుతి"లో చూడవచ్చు. సార్ ను శేషయ్య కోసం ఎందుకు వెతకలేదు అని అడిగేతే "నెల్లూరు పట్నంలో ఎక్కడని వెతుకుతాము? వెతుక్కునే దానికైతే ఇంకా గొలగమూడిలో ఉండటమెందుకు? స్వామే తీసుకొస్తారు" అని చెప్పారట. సార్ కు స్వామి పై గల విశ్వాసం, ధైర్యం, సర్వస్య శరణాగతి ఎంత అపూర్వమూ అమ్మ గారెకి సార్ మాటపై గౌరవం, ఓరిమి స్వామిపై ఆధార పడిన వైనం కూడా అంతే అపూర్వం. అమ్మగారు

స్వామికై ఏదైనా కోరి ప్రార్థించిన మ్రొక్కిన అతికొద్ది సందర్భాలలో ఇది ఒకటి. ఈ సన్నివేశంలోనే కాక మరెన్నో క్లిష్ట పరిస్థితుల్లో సార్ కు అమ్మగారు బదులు చెప్పక అనుగమించారు. ఉదా: వంటకు ఇంట్లో కట్టెలు లేకపోవటం, గొలగమూడిలో నిర్మాణాలు మొ ||. అమ్మగారిని 'మీరు సార్ మాటకు ఎప్పుడు బదులు చెప్పలనిపించాలేదా? అంటే "ఆయన మాట వినకుంటే ఎట్లా?" అన్న సమాధానం ఇచ్చారు. సార్ దైవస్వరూపులని విశ్వాసం లేకనే ఇలా జీవించటం ఆదర్శ గృహస్థ జీవనం కాక మరేమి?

బహుశా అమ్మగారు స్వామిని కోరి ప్రార్థించిన మరొక్క సంఘటన. శ్రీ సార్ కు కాలు విరిగినప్పుడు పుత్తూరు డాక్టర్ (తనకై తానే) వచ్చి కట్టు కట్టారు. సార్ కు రాత్రులు ఎంతో జిల, దురద దుర్భరంగా ఉండేది. దానితో కట్టు విప్పేయమనే వారు. భరించటం చాలా కష్టంగా ఉండేది. అప్పుడు అమ్మగారు స్వామికి విన్నవించి సార్ కు జిల తగ్గి ఇబ్బంది లేకుంటే రోజు ఒక్క పూట మాత్రమే భోజనం చేసి ఉంటానని మ్రొక్కుకున్నారు. వెంటనే జిల తగ్గి నిద్రపట్టడం, మరలా ఇబ్బంది పెట్టకుండటం జరిగింది. అప్పటినుండి ఇప్పటికీ అమ్మగారు ఒక్కపూట భోజనం నియమం పాటిస్తున్నారు. శ్రీ స్వామిని ప్రార్థించిన ఈ అరుదైన సందర్భాలలో స్వామి స్పందిచటం అమ్మగారికి, స్వామికి ఉన్న అనుబంధం తెలుపుతుంది.


అమ్మగారు సార్ సాంగత్యం కోసం ప్రాకులాడే ఎందరో పిల్లలను సాయి, నగేష్, ప్రసాద్ మొ|| ఎందరినో తమ పిల్లల గానే చూడటం, తరచూ వచ్చే వారి మంచి చెడులు, ఆరోగ్యం, ఆహార విషయాలు అడగటం చూడటం వారి విశాలహృదయాన్ని, మాతృ ప్రేమను తెలుపుతుంది.

సార్ కు అనారోగ్యమై మంచం మీద 6 సంవత్సరాలు ఉన్నప్పుడు అమ్మగారు సార్ పై చూపిన ప్రేమ, చేసిన సేవా వర్ణనాతీతం. సార్ కూడా ఎవ్వరు చెప్పినా చేయటానికి ఇష్టపడని సమయాలలో కూడా అమ్మగారు చెప్పగా చేయటం వారి అనుబంధాన్ని తెలుపుతుంది. అమ్మగారు తరచూ వారి నిద్ర, ఆహారం, ఇతర అవసరాలను కూడా ఆలోచించక సార్ కు చేసిన సేవా వారి ఆధ్యాత్మిక పరిణితినే కాక సహజ సిద్ద సంస్కారాన్ని తెలుపుతుంది. సార్ సమాధి అయ్యే వరకు అమ్మగారికి గల కాలు నొప్పి కూడా తెలియకపోవటం గుర్తించకపోవటం వారికీ గల పతి సేవా నిరతిని తెలుపుతుంది. సార్ సమాధి చెందుతూ చివర అమ్మగారి చేయి పట్టుకుని ఏడవద్దని సూచించి సమాధి చెందారు.

ఈ విధంగా సార్ తో సహజీవనం చేసి, సేవా చేసిన అమ్మగారిని సార్ ఎన్నో విధాల సంస్కరించి అనుగ్రహించారనిపిస్తుంది. ఎంతో కష్టం మీద గానీ సాధించలేని అభయం, విశ్వాసం, అపరిగ్రహం అమ్మగారికి ఉండటం ఎందరికో అనుభవం. ఒకసారి ఒక భక్తురాలితో సార్ "మా వాళ్ళు ఎక్కువ ఖర్చు పెట్టరు కాబట్టి 10 రూపాయలు నా దగ్గర ఉన్నాయి" అన్నారు.

సార్ సమాధి అనంతరం అమ్మగారికి వచ్చిన ఎన్నో కలలు నిదర్శనాలతో సార్ అనుక్షణం అమ్మగారి తోనూ, మనందరితోనూ ఉన్నారని, వారు మనం చేసేవి చూస్తూ, మనను నడిపిస్తూ ఉంటారని తెలుపుతున్నాయి. సార్ సమాధి అయిన రెండవ రోజు అమ్మగారి స్వప్నంలో ఒకరు కనపడి సార్ సాయి మాస్టర్ నిలయం వద్ద ఉన్నారని రమ్మంటున్నారని చెప్పారు. అమ్మగారు అయన ఇంకెక్కడ చాటుకు వెళ్లిపోయరంటే లేదు రమ్మంటున్నారని తీసుకువెళ్ళారు. అచ్చట సార్ అందరికీ పనులు చెప్పి చేయిస్తున్నారు. అమ్మగారికి కూడా పని చెప్పితే అమ్మగారు చేసారు. తరువాత అమ్మగారు సార్ ని ఇంటికి రమ్మంటే సార్ ''నాకు ఇచ్చటే బాగుంది, ఇక్కడే ఉంటానన్నారు"". భయం వేయదా అని అమ్మగారు అడిగితే అంటే నాకు భయమేమీ లేదన్నారు. సార్ సమాధిలో ఇప్పటికీ, ఎప్పటికీ ఉంటారని అమ్మగారికీ, మనందరికీ తెలపటం కాదా! సమాధి అయిన కొద్ది రోజులకు ఒకసారి అమ్మగారు రాత్రి 10:30 నుండి 11:00 గంటలకు అన్నం పెట్టి, బాబాకు దీపారాధన చేసి శేషయ్య కు పెట్టి అమ్మగారు మరలా తిన్దామనుకుని ఏమీ చేయలనిపించక బాధగా కుర్చీలో పడుకుంటే సార్ కలలో కనపడి "ఎందుకు ఏడ్చేది? నీవేడుస్తుంటే నేనేం చేసేది? నేను యాడికి పోయాను. వచ్చేసాను" అని మంచంలో పడుకున్నారు. అమ్మగారిని పిలిచి కాలునొప్పి ఎలా ఉందని అడిగి ఒకసారి నొక్కి చూసి, దేవుడికి పెట్టావు కదా! ఇడ్లీ తినేసి పడుకోమని " చెప్పారు. మెలకువ వచ్చేసరికి ఇడ్లీ ఎదురుగా వుంది. ఇలా మనం చేసే ప్రతి పనీ చూస్తూ భగవంతునికి చేసే దానిని ప్రోత్సహిస్తూ అమ్మగారి చింతను ఇది వరలోలాగే తొలగిస్తూ ఉన్నారు. మరోసారి అమ్మగారి కమ్మలు పోయాయి. పడుకున్నప్పుడు పడిపోయి ఉంటాయనుకున్నారు. వెతికినా దొరకలేదు. చివరకు సార్ కు విన్నవించుకుంటే మరురోజు ఉదయం వంటిట్లో


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

కనపడ్డాయి. ఇప్పటికి సార్ సాంగత్య, మధుర స్మృతులను తలచుకుంటూ అమ్మగారు కండ్లు చెమరుస్తుండటం అమ్మగారికి, సార్ కు గల ప్రేమానుబంధాలను తెలుపగా వారి ఆదర్శ జీవితాలు మనకు చక్కటి మార్గదర్శకాలు.

ఈ రోజు (31/12/2017) సార్ భక్తులందరితో పాటు శ్రీ వేణుగోపాల్ గారు వారి కుటుంబ సమేతం గా వచ్చారు. శ్రీ వేణు గోపాల్ గారెకి వారి శ్రీమతి అన్నం దగ్గరుండి పెట్టడం అమ్మగారు చూసి సార్ కు అమ్మగారు పెట్టె విధం గుర్తొచ్చి, ఈరోజు పెట్టలేక పోతున్నానని బాధ పడుతుండగా అమ్మగారికి మగతగా నిద్ర పట్టి అందులో అమ్మగారు శేషయ్య కు అన్నం పెడుతుండగా సార్ వచ్చారు. సార్ కు అమ్మగారు సంతోషం గా అన్నం కలిపి నోటిలో పెట్టారు. సార్ తింటూ అమ్మగారి గారెని నెమ్మదిగా చంప మీద కొడుతుంటే శేషయ్య కు కోపం వస్తే అమ్మగారు దేబ్బేమి తగలేట్లేదు వురుకో అన్నారట. ఈ సన్నివేశంతో అమ్మగారికి మనందరికీ సార్ సమాధి అయ్యారంటే నమ్మ లేనంతగా మనతోనే వున్నారనేది స్పష్టం అవుతోంది. ఈ స్పృహకు తగ్గ రీతి జీవించి ఈ దివ్య దంపతులకు బిడ్డల మనిపించుకునే శక్తి నెమ్మని ప్రార్థన.

--మీ సాయి

## సార్ లేఖలు

**ధర్మమనే వెలుగులో బ్రహ్మచర్య పాలన కు సార్ సూచనలు :**


గొలగమూడి
02-11-2002

Dear Sir,

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థన. దాపరికం లేని నీ లెటర్ చూచి చాలా సంతోషించాను. ఒక అమ్మాయికి మనసులో చోటివ్వడం ఎంతో అధర్మం కదా! మనకు ఏది శ్రేయస్సో సాయికి తెలుసు. కనుక వారు ప్రసాదించిన అమ్మాయిని స్వీకరించాలి. అంతేగాని ఆ అమ్మాయి తలపులన్నీ అధర్మమని బాగా చింతించి మనసునుంచి దూరం చెయ్యాలి. మన అక్క, చెల్లెండ్రను గూర్చి ఎవరైనా ఇతరులు అలా యోచిస్తుంటే మనం సహించగలమా అనేది ఆలోచించు. గనుక అట్టి ఆలోచనలు ఎంత అధర్మమైనవో తెలిసి అట్టి అధర్మకార్యం ద్వారా మనమే మన భవిష్యత్ జన్మలను పాడు చేసుకుంటున్నామనే నిశ్చయానికి వస్తే అలాంటి తలంపులు పోతాయి. అప్పటికీ పోకుంటే ప్రాయశ్చిత్తాలు - తీవ్ర ప్రాయశ్చిత్తలు self imposed punishments just like vivekananda చేసుకోవాలి. నీకు తోచిన మరొక మార్గం యోచించు.

T.V. లో sex విషయాలు చూడడం మానసిక బలహీనత - అది వివాహం కాగానే పోదు. భార్య ఉన్నా మరొక విధంగా ఆ బలహీనత పనిచేస్తుంది. భగవంతుడు సృష్టికొరకు పెట్టిన ఈ లైంగిక సంబంధాన్ని దుర్వినియోగం చేస్తే ఎంత నష్టపోతామో వ్రాయలేను. మానసిక, శారీరక శక్తులన్నీ ధ్వంసమౌతాయి. Explode అయిన టపాకాయ నుండి బయల్పడిన కాగితం ముక్కలాగా తయారవుతాము. మన వీర్యమే మన మేధస్సు అవుతుంది. వీర్యం పోయినట్లు భౌతికంగా తెలియదు. అది ఇలాంటి తలంపులతో వీర్యం నష్టపరుచుకున్నా మంటే మన భవిష్యత్తు ఎంతో దారుణంగా ఉంటుంది. ఈ లాంటి తలంపులకు కారణం (1) దుష్ట సాంగత్యము - మనుషులుగాని, పుస్తకాలు కాని అలాంటి సాంగత్యము అయివుంటుంది. (2) రెండవ కారణం మనం తినే ఆహారము. ఆహారము కూడా కామవాసనలు రేకెత్తిస్తుంది. ఏ ఆహారం తింటే ఇలాంటి తలంపులు వస్తున్నాయో నీవే గమనించి అలాంటి ఆహారము వర్జించు. హృదయపూర్వకంగా ఈ sex బలహీనత నుండి బయటపడకుంటే ఈ బలహీనత మన సర్వస్వాన్ని హరిస్తుంది. ఇది మనలోని దొంగ అని చెప్పారు బాబా. ఈ దొంగ పెండ్లితో సమసిపోదు. మరొక విధంగా పనిచేస్తుంది. గనుక వివేక, విచార, వైరాగ్యాలలో ధర్మమనే వెలుగులో దాన్ని హరింప చేయాలి జాగ్రత్త! శ్రీ మాష్టారికి నీ బలహీనత చెప్పి దాన్ని తొలగించమని కన్నీటితో ప్రార్థించు. ఇంతకంటే మరొక మంచి మార్గం లేదని నా అభిప్రాయం. మీ అమ్మ, నాన్న, చెల్లెలు గొలగమూడి వచ్చారు. కానీ రాత్రి 9 గంటల పైన వచ్చి ఉదయం 6 గంటలకు వెళ్ళి పోయారు. వాళ్ళతో మాట్లాడే అవకాశం లేదు. వాళ్లయినా ఏమీ అడగలేదు. మరలా లెటర్ వ్రాయి. శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ,

మీ పెసల సుబ్బరామయ్య



## గృహస్థుల ముఖ్య బాధ్యత గూర్చి సార్ సందేశం :

Om

Dear Sir !

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మిమ్ము వెన్నంటి కాపాడాలని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మా గురువుగారు పూజ్యశ్రీ ఆచార్య భరద్వాజ గారు, వీరిని ప్రపంచమంతా ఎరిగిన వారే. మా ఇంట్లోని ఈతి బాధలు వారికి చెప్పుకుంటే వారనే వారు - పూజలో "త్వమేవ మాతాచపితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ, త్వమేవ సర్వం మమదేవ దేవ" అని మనం ఎన్ని మార్లు పూజ చేస్తే అన్ని మార్లు చెపుతాము. కానీ శ్లోకం అర్థం ఆచరించము - ఆ శ్లోకం ఏమి చెబుతుంది, నీవే నాతల్లివి, తండ్రివి, నీవే నాబంధువులు, స్నేహితులు భార్యాబిడ్డలు సర్వులూ సర్వము నీవే. మరి ఆయన పటాన్ని శ్రద్ధగా పూజిస్తాము, నైవేద్యం పెడతాము. మన భార్యా బిడ్డలు, బంధు మిత్రులు, మాతా పితరుల రూపాలలో ఆయన మన ఎదురుగా ఉంటే వాళ్ళంతా ఆ పరమాత్మయేనని గుర్తించి శ్రద్ధా భక్తులతో సేవించము గదా! మరి మనకు వారి కృప ఎలా కలుగుతుంది అని చెప్పేవారు.

గృహస్తుగా మనం మన భాధ్యతలు చక్కగా నెరవేర్చాలి - భర్త అంటే భరించు వాడు అని అర్థం - భార్యా బిడ్డలు, తల్లీ దండ్రులను భరించు వాడు అని గదా అర్థం. ఇష్టం, అయిష్టం లేకుండా జీవించడమే భగవంతునుకు అమిత ప్రీతి కల్గించే పూజ. ఈ ఇష్టం, అయిష్టం ఎందుకు కలుగుతున్నాయి? ఆశవల్ల కల్గుతున్నాయి. ఆశ అంటే కోటీశ్వరుడు కావాలనే కోరిక గదా అనుకోబాకండి. ఇది ఇలా ఉంటే బాగుంటుంది అని ఆశించడమే ఆశ. అది అలా జరుగకుంటే నిరాశ.

భగవంతుడు మనలను ఎలా ఉంచితే అలా ఉండడం నేర్చుకుని అలా ఉంటుంటే భగవంతునకు ఎంతో ప్రీతి కల్గుతుంటుంది. భర్తగా మనం మన భాధ్యత నిర్వహించాలి. ఇది ఇట్లాగే జరగాలి అని అనుకోవడం తప్పు. జీవుల ప్రారబ్ధం అనుసరించి అవి ప్రాప్తిస్తాయి. అంతేగానీ మనం కేవలం అష్టోత్తరం చదివినంత మాత్రాన మనం కోరినట్లు అంతా భగవంతుడు జరుపుతాడా? గనుక ఇది ఇట్లా జరిగితే మంచిది, బాగుంటుంది. అనే పద్ధతి విరమించి భగవంతుడు మనకు ప్రసాదించిన దానిని శక్తి వంచన లేకుండా పనిచేసి భగవంతుని మెప్పించడమే ఆశ లేకుండా పోవడమంటే, "ఆశపోతే అంతా పోతుండ్లాయ్యా" అన్నారు, శ్రీ వెంకయ్య స్వామి వారు.

నేను బి.యస్.సి చదివాక ఉద్యోగం రాలేదు. రైలు కట్టమీద గ్యాంగీ పని చేస్తానని పోతే అదీ రాలేదు. అనేక ప్రయత్నాలు చేశాను, అనేక చోట్ల వీలు కాలేదు. కత్తి తీసుకొని కట్టెలు కొట్టుకొచ్చేవాడిని. కనీసం నెలకు 50/- కట్టెలు ఇంట్లోకి కావాలి. ఆ యాభై రూపాయలు మాతల్లి గారికి మిగిలించిన వాడినౌతానని తలచాను. నేను తినే అన్నానికి కొంత న్యాయం చేకూర్చగలనని తలచి తొమ్మిది నెలలు అలా కఠోరంగా కట్టెలు కొట్టాను. ఆ తర్వాత భగవంతుడు నేననుకొన్న పనులు కాకుండా అన్‌ట్రయిన్డ్ టీచరు పని ఇచ్చారు. నెలకు వంద రూపాయలకు ఆ పని చేశాను. కష్టమే ఆ పని. ఆ జీతం - వాళ్ళిచ్చేది అంతే. భగవంతుడిచ్చిన దాంతో సంతోషించి పిల్లలకు బాగా చదువు చెప్పాలి అనేదే ధ్యేయమైంది ఎందుకు? భగవంతుడిచ్చిన పని ఆయన మెచ్చుకొనేటట్లు చేయాలి అని నా భావన.

చివరకు అదే స్థిరమైంది. ఇతర జిల్లాకు వెళ్ళి పని చేశాను. భగవంతుడు ఎలా తిప్పితే అలా. ఆశపోవాలి అంటే ఇష్టం అయిష్టం పోవాలి. అంటే ఇది ఇలా జరిగితే బాగుండునని అనే కోరిక పోయి భగవంతునకు మన గుర్రాల పగ్గాలు వప్పగిస్తే అయన ఎలా తోలితే అలా పోవాలి. కుటుంబం భరించడం ముఖ్యం. అలా చేస్తుంటే, త్వమేవ మాతాచ అన్న శ్లోకం ఆచరించిన వాళ్ళము అవుతాము. అంతేగానీ డాక్టరు వ్రాసిన మందు తినకుండా ఆ మందు చీటీ వల్లె వేస్తుంటే జబ్బు తగ్గదు కదా? ఇంకా పెరుగుతుంది. ఎన్నో జన్మల ఋణాను బంధం వలన మన భార్య పిల్లలు బంధు మిత్రులు ఏర్పడ్డారు. వారి వారి ఋణం వారికి చెల్లించాలి, భార్య భర్తలు కలిపి సంసారమనే బండి లాగాలి. అంతేగానీ ఈ ఇసుక రోడ్డున లాగడం నాకిష్టం లేదంటే బండి నడవదు. రెండెద్దులు లాగవలసిన బండి ఒక్క ఎద్దు ఎలా లాగుతుంది? ఎలా కదులుతుంది? కష్టమైనా సరే భగవంతు డిచ్చిన కృషి చేయాలి.

మనకంటే అంగ వైకల్యమున్న వారు ఎందరు లేరు వారి సంగతేమిటి? మనకు భగవంతుడు తెలివితేటలూ, అన్నీ అవయవాలూ, శక్తి, ప్రసాదించాడు. మన పరిధిలో ఏదైన కృషి చేస్తే భగవంతుడు సంతోషిస్తాడు, ఆశీర్వదిస్తాడు. అంతేగాని మన పారాయణ, అష్టోత్తరాలతో సంతృప్తుడు కానేకాడు. మన విద్యుక్త ధర్మం మాని పారాయణ అష్టోత్తరాలు చేస్తుంటే భగవంతుడు సంతృప్తుడయ్యేటట్లయితే అయనకూడా ఒక రాజకీయ నాయకుడౌతాడు. భగవంతుడు కాడు. మన కృషి ద్వారా భార్యా, బిడ్డలు, తల్లిదండ్రుల రూపములలో నున్న భగవంతుని సేవిస్తున్నాము అనే భావన ప్రధానంగా ఉండాలి. అచార్య భరద్వాజగారికి లెక్చరర్ ఉద్యోగం పోయింది. రోజుకు ఐదు గంటల పనికి ఆరువేలు వచ్చేవి. అది పోయాక రోజుకు 15 గంటలు పనిచేసి రెండువేలు సంపాదించే వాడు. భగవంతుడు ఏమిచేస్తే అదే సంతోషంగా స్వీకరించాడు. గనుకనే భగవంతునకు ప్రీతిపాత్రుడయ్యాడు.


మీరు పారాయణ పూజచే 0000000000 సహించి ఎంతటి స్వల్పమని తలచబడే పని అయినా చేస్తుండాలి. ఒకరిద్దరుతో మొదలు పెట్టి ప్రవేటు చెప్పవచ్చు లేక దూరంగా ఎక్కడైనా స్కూలులో, కాన్వెంటు స్కూలులో కష్టమైనా చేయాలి. అలా కాకుంటే మరొక పని మీకు తోచినది, ఇష్టమైనది, అలాచేస్తుంటే దైవం కరుణిస్తాడు.

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారు మిమ్ములను మీ కుటుంబాన్ని ఆశీర్వదించవలెనని మరొకసారి ప్రార్థిస్తున్నాను.

బిడ్డలను సత్ పౌరులుగా తీర్చిదిద్దే కృషి మనం చేయాలి. మనకృషితోనే వారు వివేకానందులంతటి వారౌతారని కాదు, మనకు భగవంతుడు ఇచ్చిన పని సక్రమంగా నిర్వర్తించిన వారమయ్యేందుకే.

శ్రీ స్వామివారి కృప సదా మీకు కలుగవలెనని ప్రార్థిస్తూ,
మీ
పె.సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## కష్ట పరిస్థితుల్లో కూడా గృహస్థ ధర్మాన్ని పాటించుటకు సార్ సందేశ ఆలంబన :

గొలగమూడి
30-04-1997


పూజ్యగురుబంధు శ్రీమతి భవానీ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మీరు నన్ను దైవాంశసంభూతులని వ్రాయడం తగదు. అర్హతలేని దానిని నెత్తిన పెట్టుకొంటే అణగిపోవడం తప్ప మరేమీ ప్రయోజనం లేదు. మీకు జాబు వ్రాయాలని ఈ కాగితం తీసుకున్నాను. ఎంత చిత్రమో ఈ కాగితం వెనుక ఉన్నవారి అనుభవం చూడండి. ఒకామెకు శ్రీ స్వామి వారంటే తెలియదు, కాని నిన్ను నమ్ముతాను మా ఆరోగ్యం చేకూరితే అని షరతు పెట్టింది. ఆ పరమ కారుణ్యమూర్తి ఆమె కోరిక తీర్చి నమ్మిక కుదుర్చినారు. అయితే ఆమె ఆ భక్తిని చివరి శ్వాస వరకూ ఉంచుకొని, కాపాడుకొనే బాధ్యత ఆమెపై ఉంది. ఆమె అలా చేయకుంటే కష్టాలు తప్పవు. 2వ అతను అన్ని విధాల బాగా విసిపోయి బాగైతే టెంకాయ కొడతాను, చనిపోతే ఇక్కడే పూడ్చేసి పోతాను ఈలోగా ఈ గ్రామం వదలి పోను అన్నాడు. 3వ నాటికే నయం అయింది. చివరి శ్వాసవరకూ విశ్వాసాన్ని నిలుపుకొనే భాధ్యత మనపై ఉంది. ఇలాంటి పేపరు మీకు జాబు వ్రాయడానికి రావడమే చిత్రము. జాబు వ్రాసే ముందు ఆ ప్రింటు చూచి మీ విశ్వాసాన్ని బలపరుచుకోండి. కష్టాలకు కృంగక, సుఖాలకు పొంగక ఉండడమే నిజమైన భక్తి. 1979లో మాష్టారుగారు కొన్ని విషయాలు చెప్పారు. అవి ఒక పెండ్లి పత్రికలో వ్రాసుకొన్నాను. అందులో అంటారు, ఇప్పటి మన పరిస్థితులు, బంధువులు, స్నేహితులు, ఆశ్రితులు. వీరి ద్వారా మనకు కలిగే అనుభవాలు అన్నీ పూర్వం మనకు వారికి గల ఋణానుబంధాన్ననుసరించి కలిగేవే. బ్యాంకులో డబ్బుతీసి అప్పులవారికి కట్టుతూ బాధపడడమెందుకు. ఆయా ఋణాను బంధాలు తీరిపోగానే మనుషుల మనస్సులు మారి మన ఎదుటివారి ప్రవర్తనలో మార్పు చూపిస్తారు అని సెలవిచ్చారు. ఇందుకు వారే ఉదాహరణగా నిలిచారు.

తన్ను అమ్మ, అక్క అని బూతులు తిట్టి కత్తి చూపిస్తూ షుమారొక నెలరోజులు నిర్దోషియైన తనను తిడుతుంటే కూడా వారు పై సూత్రాన్నే మనసులో నింపుకున్నారు. బాకీ చెల్లిపోతుంటే సంతోషించాలి కానీ ఆ ఎదుటి వ్యక్తిపై ద్వేషం వహించరాదు. అలా వహిస్తే తిరిగి మరు జన్మకు చెన్నబసప్ప, వీరభద్రప్పలలాగా తయారవుతామని అనుక్షణమూ నిర్లిప్తంగా ఉండేవారు. 6 నెలల తరువాత ఆ దూషించిన వాడు మనసు మారి మాష్టరుగారి పాదముల మీద పడి క్షమాపణ వేడుకోవాలంటే అక్కడున్నవారు అతనిని దగ్గరకు రానీయలేదు, కానీ ఆ కరుణామయుడు ఆ వ్యక్తిని దగ్గర కూర్చోబెట్టుకున్నాడు. అతడు మాష్టరుగారి పాదములపై పడి క్షమించమని వేడుకొని కంటికి కడివెడు కన్నీరు కారుస్తాడు. కానీ మాష్టరుగారు అంటారు "నీవు నన్ను ఏమీ చేశావని క్షమించమంటావు, అందరినీ క్షమించేది బాబా గదా. అదంతా మరచిపో అని తలనిమిరాడు". గనుక మనం కూడా మన చెడ్డ అనుభవాలను పూర్వ జన్మలో మన చెడ్డకర్మే ఇప్పుడు వారికలాంటి బుద్ధులు కలుగ చేసింది. వారిని మనం నిందించరాదు అనే విశ్వాసంతో ఉండి శ్రీ సాయీశుని కృపను పొందే యత్నము చేయాలి.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మందిరానికి మీవారు పోవద్దన్నాక మీరు హృదయ పూర్వకంగా పోకుండా ఉండండి. నాకు సత్సంగం ప్రసాదించ మని సాయిని వేడుకోండి. ఇంట్లోనే సత్సంగం ప్రసాదిస్తారేమో మనకేమి తెలుసు. సాయి ఏది చేసినా మన మంచికే చేస్తారు అని హృదయపూర్వకంగా నమ్మండి. నిత్యం ఇంటిలో ఉతికిన గుడ్డ కుర్చీలో పరచి సాయి పటంగానీ లేక ముగ్గురి పటాలు పెట్టి నిత్యం ఒకే టైంలో 108 కి తగ్గకుండా ప్రదక్షిణాలు చేయండి. ఇది అది అని కోరకుండా నాకు తృప్తి, శాంతి ప్రసాదించండి. మీరు ఎల్లప్పుడూ నాకు తోడుగా నిలవండి నాకీ జన్మకింకేమీ వద్దు అని ప్రార్థిస్తుండండి. మనకేది మంచిదో అది మనకంటే వారికే చక్కగా తెలుసు. టైఫాయిడు బిడ్డ తల్లి పెరుగన్నం పెట్టలేదని తల్లిపై అలుగుతుంది. కానీ తల్లి పెడుతుందా? గీపెట్టినా పెట్టదు. బార్లీనీళ్ళో, పళ్ళ రసమో ఇస్తుంది. సాయికూడా మనకు అలాగే చేస్తారు. ఏది మంచిదో ఏ జీవికి ఎప్పుడు ఏమి చేయాలో వారికి తెలిసినంతగా మనకెలా తెలుస్తుంది. కృతజ్ఞతా పూర్వకమైన సంపూర్ణ శరణాగతి ఒక్కటే మనం చేయవలసిన పని, మాష్టరుగారి భార్య గారిని, తీసుకొని చూచుకోండి. ఆ మహాతల్లి పరిస్థితి ప్రపంచంలో ఎవ్వరికీ రాదు. ఇద్దరు చిన్న పసిపాపలు, ఆస్తిపాస్తులు లేవు. తాను నడిమంచం నుండి దిగలేదు. సర్వం మంచంలోనే జరుగాలి. మరి ఆమె సాయిని ఏమని ప్రార్థన చేయాలి. అట్టి విషమ పరిస్థితులలో మాష్టరుగారు చాటుకు పోయారు. ఆమె గారి ముఖంలో చింత, బాధ వెతికి చూచినా కనిపించవు, అన్నింటికీ సాయినాథుడే గతి. వారిష్టానుసారం జరగనియ్. సాయినాథా నీ ఎడల నాకు గాఢమైన భక్తి విశ్వాసాలు.

ఈ విశాల విశ్వమంతా మీ లీలారూపంగా దర్శించి పులకించే జ్ఞానాన్ని ప్రసాదించు అని మాత్రమే ప్రార్థిస్తుంటాను. వారి పరిస్థితే మనకు ఆశయం, ధ్యేయం, ఉదాహరణగా ఉండాలి. మనలను అలా నడిపించమని హృదయపూర్వకంగా ప్రార్థించండి.

మీ భర్తగారి అభిమతానికి భిన్నంగా ఏనాడూ నడుచుకోవద్దు. వారి అభిమతానికి భిన్నంగా నడుచుకోవలసిన పరిస్థితి శ్రీ సాయి మీకు ఎప్పుడూ కలిగించకుండా ఉండాలని ప్రార్థన చేస్తున్నాను. మనము ఇష్టము అయిష్టము అనే సంకెళ్ళలో బంధించబడినంత వరకే వారి ఇష్టానికి భిన్నంగా నడుచుకోవాలని తలుస్తాము. వారి పద్ధతి తప్పని తలుస్తాము. వారి స్థానంలో మనముంటే అప్పుడు ఎలా ఉంటుందో యోచించండి. భర్త, అత్త, మరుదులు మిగిలిన వారు బిడ్డలు అందరూ బాబా రూపాలే నన్న సత్యం మరువడమే మన ఇష్ట ఇష్టాలకు కారణం. అందరూ ఆయన రూపాలే అని హృదయ పూర్వకంగా విశ్వసిస్తే ఇక వారి ఇష్టమే మన ఇష్టమవుతుంది. మనలోనే ఉన్న సాయిని చూడలేక ఎక్కడో సత్సంగంలో ఏమో చూడాలను కోవడం పొరపాటు. మీరు మందిరం గురించి ఇంటిలోనే పారాయణ చేయండి. సర్వ జనులకు శుభం జరిపించమని ప్రార్థించండి. సాయి తప్పక చేస్తారు. అసలు సాయి కంటే మనం కరుణా మయులమా అని రామకృష్ణ పరమహంస అంటారు. "ముందు నీవెవరో తెలుసుకో అవతల దేశోద్ధారణ చేస్తువుగానీ" అని గనుక శాంతి, సుఖము ఎక్కడ ఉన్నాయి. ఇష్టము అయిష్టము లేకుండా, లోకం ఏమనుకుంటుంది అనే భావం రానీయకుండా జీవించడం నేర్చుకోవడంలోనే నిజమైన సుఖం, శాంతి ఉంది. ఎవరి మనసూ గాయపరచకుండా జీవించడం నేర్చుకోవాలి.


Be a beggar in your own house అంటారు మా గురువుగారు. అంటే "నీ సొంత ఇంట్లో భిక్షగానిలా జీవించడం నేర్చుకో" నాకు సుఖం, శాంతి ఈ ఒక్క సూత్రం వల్లనే ఏర్పడ్డాయని గంటా పథంగా చెపుతాను. నా భార్య ఎన్నో విధాల తన అభిరుచుల ప్రకారం నేను నడవాలంటుంది. సరే అలాగే, ఈ రూపంలో నా దగ్గరున్న సాయిని నొప్పించడం తగదని నా జీవితాన్నే మార్చేసుకొన్నాను. నీవు రోజుకు ఇన్ని గంటలు నిద్రపోవాలి అని ఆంక్షలు పెడుతుంటే సరే. ముసుగుతన్ని కదలకుండా పడుకొని నామం చెప్పుకొనేది. ఈ విధంగా సాయి నన్ను సాధన చేయమన్నాడని అలాగే చేస్తాను. నేనామె మాట పాటించానని ఆమెకు తృప్తి. జబ్బుల వాళ్ళను ఇంట్లోకి రానియ్య వద్దంటుంది. ఈ మధ్య శరీరమంతా తెల్ల బొల్లి గల అతను వచ్చాడు. రానియ్యవద్దని చెప్పింది. సరే. ఆయనకు మన పాత ఇంట్లో ఉన్న చిన్న రూము ఇచ్చేటట్లు ఏర్పాటు చేశాను. ఆమె పరిస్థితులో నేనుంటే నేను కూడా అలానే అనే వాణ్ణికదా! మనం చెపితే ఆమెకు బోధపడదు. అట్లాగని ఆమెతో పోట్లాడడం సాయికి అంగీకారం కాదు. ఆ రూపంలో ఉండేది ఆయనే కదా. తాజుద్దీన్ బాబా చెపుతారు: కాబాను తగలపెట్టినా పరవాలేదు, మద్యం సేవించినా పరవాలేదు. విగ్రహారాధన జరిగేచోట ఉన్నా పరవాలేదు. మనిషి హృదయం గాయపరచకు. భగవంతుని ఏడవ స్వర్గం మానవ హృదయంలో ఉంది అన్నాడు. గనుక ఆమెను నొప్పించేదే లేదు. ఇక మాకు వైరుధ్యమే లేదు. ఆమె నన్ను దైవంగా భావించకుంటే ఆ ఖర్మ ఆమెకుంటుంది. నేను ఆమె హృదయాన్ని గాయపరచరాదు గనుక శాంతి, సుఖం. హాయిగా జీవితం గడుస్తుంది. ఎన్నో విధాల నా అభిమతానికి భిన్నంగా నడుస్తుంది. అన్నింటికీ ఒకటే మందు ఇష్టము అయిష్టము లేకుండా జీవించం. ఆశపోతే అంతా పోతుందయ్యా! సత్సంగం చేస్తే శాంతి వస్తుంది, అనేది ఒక ఆశ. ఆ ఆశపోతేనే అంతా పోయేది. మందిరంలో పారాయణ చేస్తే అందరూ బాగుపడతారు. అందరినీ బాగుపరిచేది అసర్వేశ్వరుడు మాత్రమే కానీ మన పారాయణ కాదు. ఏ సాధనయినా మన ఉద్ధరణ కొరకే అనే భావన పోయి ఎదుటివారిని మన సాధన ద్వారా ఉద్ధరిస్తామని తలంచిన క్షణంలోనే మన పతనం ఆరంభ మయిందని గుర్తించమంటారు మాష్టరుగారు. మరి మాష్టరు గారు సత్సంగాలు చేయమన్నారు కదా అంటారు. సత్సంగం అంటే అందరికీ చెప్పమని మాత్రమే భావమా? మహనీయుల చరిత్ర పారాయణ మననం చేసుకోవడం కూడా సత్సంగమే. గనుక మనకు నీడ దొరికింది. ఆ నీడన వీలున్న సాధనలు చేసుకోవడమే మంచిది. అది మంచిది ఇది మంచిది అనుకోవడం భ్రమ. ఇష్ట అయిష్టాలు లేకుండా జీవించడం. ఇతరులను గాయపరచకుండామన ఋణానుబంధాన్ననుసరించి తారసిల్లిన శ్రీ సాయి రూపాలే ఇవి. వీరిని సంతృప్తి పరచాలి. అప్పుడే బాబా సంతోషిస్తారు అని ఆ విధంగా నడుచుకోవడమే సాధన. ఇంటిలో భిక్షగాని జీవితం సాగించు. ప్రపంచం ఏమను కొంటుంది అన్న దృష్టి తొలగించుకో అన్న మహనీయుల వాక్యాలనే మనం శరణు పొందాలి.

మాష్టరుగారు ఒకరోజన్నారు: మానవులకు త్రికరణ శుద్ధి లోపించింది సుబ్బరామయ్య అని. అదేట్లా సార్ అన్నాను. మాష్టరు గారు:

త్రికరణాలు అంటే మనస్సు, చేతలు, నోరు. ఈ మూడు ఒకే విధంగా ఉండడం త్రికరణ శుద్ధి అంటారు. రోజుకు అయిదు మార్లు కూడా పూజ చేసేవారున్నారు. అందులో "త్వమేవ మాతాచ పితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖాత్వమేవ త్వమేవ సర్వం మమదేవ దేవ" అనేది ఒక శ్లోకం. తల్లి, తండ్రి, బంధువులు స్నేహితులు, అందరూ నీవే అని ఎన్ని మార్లు అయినా శ్లోకం చదువుతాము కానీ అలా నడుచుకుంటామా. నోటితో చెప్పేది ఒకటి చేతలతో చేసేది



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మరొకటి. ఎన్నాళ్ళుగా పూజలు చేసినా వీరికి సాయికృప కలుగుతుందా అని. గనుక అందరి రూపాలలో ఆయనే ఉన్నాడు అని భిక్షగానిలా ఆశలేకుండా జీవిస్తే సుఖము, శాంతికి కరువుండదు. గనుక అలా నివసించే బుద్ధిని ప్రసాదించమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తాము. దొరికిన ఆశ్రయాన్ని జాగ్రత్తతో ఇష్టం అయిష్టం లేకుండా అందరిలో బాబానేచూడాలి.


అందరినీ సాయిరూపాలుగా ఆదరిస్తుండండి. సాయి తప్పక కృప చూపుతారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని, ప్రార్థిస్తూ,

మీ

పె.సుబ్బరామయ్య

**పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వవలసిన నిజమైన ఆస్తి (శిక్షణ) కు సార్ సందేశం :**



గొలగమూడి
25-11-1998

శ్రీమతి భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. మీ స్నేహితురాలు కోరిన అఖండ దీపం వత్తి ఈ కవరులో పంపుతున్నారు. ఆమెకు అందజేయవలసినది.

పూజ్యపాదులు ఆచార్య భరద్వాజగారు చెప్పిన మాట వేదవాక్కు. "కష్టాలు అనుగ్రహానికి గుర్తు" ఈ మాట సదా గుర్తుంచుకోండి. మనం ఈ మాత్రమైనా భగవంతునికి సేవ చేయగలుగుతున్నామనేదే దేవుని యొక్క కృపకు గుర్తు. మీకంటే ధనవంతులు ఎందరో ఉన్నారు, వాళ్ళంతా కార్లలో, మోటర్ సైకిల్ పై తిరుగుతూ అసలీ నరజన్మ ఎందుకు వచ్చిందో తెలియని అంధజీవితాన్ని విలాస జీవితాన్ని గడుపుతూ భగవంతుడు మనకనుగ్రహించిన సర్వసంపదలనూ మాత్రమే గాక శారీరక శక్తులకు కూడా వృధా చేయుచున్నారు.

మీరు సత్సంగం చక్కగా చేయండి. అది కేవలం మీ ఉన్నతి కొరకు భగవంతుడు అనుగ్రహించినదిగా హృదయ పూర్వకమైన ప్రేమతో భావించండి.

అచంచలమైన దీక్ష, బ్రహ్మ చర్యము, జీహ్వాచాపల్య రాహిత్యము, ఎక్కువకాలం భగవత్ స్మరణలో గడపడం అన్నం వండే దగ్గర నుండి ఇల్లు చిమ్మడం, బిడ్డలను పెంచడం సర్వం ఆయన అనుగ్రహించిన ఆయన సేవలుగా భావించి ప్రేమతో చేస్తుండండి. ఇది నాకు కావాలి అని బాబాను అడుగకుండా ఉండడమే ఉత్తమమైన సాధన. నీ ఇష్టమొచ్చినట్లు నడిపించమని ప్రార్థించండి. ఆస్థిపాస్తులు బిడ్డలకెట్లు అని చింతించవద్దు.

మాకు మానాన్న గారు చిల్లిగవ్వ ఇవ్వలేదు. మానాన్నగారు ఉన్నన్ని రోజులూ మా అమ నిత్యం వడ్లు దంచి మాకు వండి పెట్టేది. హరిజన వాడలో గంపలో తీసుకుపోయిన సామానులు అమ్మి తెచ్చిన వడ్లు దంచి మాకు అన్నం వండి పెట్టేది. మరి ఈనాడు ఇంత ప్రయోజకులమైనామంటే అది మా తల్లిదండ్రులు మాకిచ్చిన ఆస్థిపాస్తుల వలన వచ్చిందా? గనుక నీవు నీ బిడ్డల భవిష్యత్తు ఎట్లా ఆస్థిపాస్తులు లేకుంటే అని చింతించవద్దు. వారికి మంచి సంస్కారకు, చక్కని విద్యా బుద్ధులు నేర్పించు. నీ రెక్కల క్రింద పెంచి పెద్ద చెయ్యి. ఇతరులకు సహాయము చేసే బుద్ధిని వారికి ఉగ్గుపాలతో పెట్టిన విధ్యగా చేస్తుండు. ఏ వస్తువును గాని ధనమునేగానీ వృధా చేయరాదనే సంస్కారము నేర్పు. ప్రతి వస్తువు భగవంతుడు సృష్టించినదే, అది మనచేతికి భగవంతుడు ఇచ్చింది తోటి మానవులకు అది లేని వారికి అందించే దానికి కానీ దానిని మితిమీరి అనుభవించేందుకు కాదనే విషయం వారికి బాగా నేర్పు. బాబా ఏమి చేశారు. తాను భిక్షతో జీవిస్తూ తన్నాశ్రయించు వారికి సర్వ సౌకర్యములను అమర్చేవాడు. అర్ధరాత్రి వచ్చిన అతిధులకు అన్నం పెట్టమని రాధాకృష్ణమాయి ఇంటికి పంపేవారు. ఎన్ని మిఠాయిలు, పండ్లు వస్తే బిడ్డలకు పెట్టేవారు భక్తులకి వారు. మనమూ అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి. అందరినీ మంచి వసతి గృహములకు పంపి తాను మాత్రం పాడు బడ్డ మసీదులో ఉన్నారు. అది మనం నేర్చుకోవలసింది. ఇతరులకివ్వటంలో సంతోషం పొందాలి. అప్పుడు దైవకృప కల్గుతుంది.

చిన్నప్పుడు మా మేనత్త ఇచ్చిన కొత్త బట్టలు నేను హుందాగా ధరించి సంబర పడేవాడిని. మరి ఇప్పుడు క్రొత్త గుడ్డలే ఒకరికి ఇవ్వగలిగే స్థితిలో ఉన్నాను. ఇది మా తల్లిదండ్రులు నాకిచ్చిన ఆస్థి వల్లనా అమ్మా.


11 వ క్లాసు (S.S.L.C.) పాసై పది రూపాయలు తీసుకొని మా తల్లిగారి ఆశీస్సులతో మద్రాసు వెళ్ళాను. ఆ 10 రూపాయలు రాను పోను చార్జీలకు సరిపోతాయి. మరి మద్రాసులో హాస్టలులో చేరేందుకు తిరగాలి. చార్జీలకు డబ్బులేదు. కాలినడకే, అన్నం అసలు లేదు. అలాంటి స్థితిలో నుండి ప్రస్తుత స్థితికి ఎదిగాను. అది కేవలం దైవ కృపే. ఈ దైవకృప ఒకటే కారణమని నా నమ్మకం. చిన్ననాటి నుండి కూడా ఎందుకో తెలుయని దైవ భక్తి. గ్రామాంలోని పాడుబడ్డ దేవాలయంలోని శ్రీరాముల విగ్రహానికి తోటి ప్రజలందరినీ తీసుకపోయి అభిషేకం చేసేది. అలాగే గ్రామ దేవతలకు చేసేది. సాయంకాలం గరుడ స్తమ్భం తీసుకొని ఇంటింటికి తిరిగి నూనె భిక్షమెత్తి దేవాలయంలో దీపాలు పెట్టేవాళ్ళము. మమ్మల్నీ చూచి ఒక భజన బృందం తయారయింది.

మాకొక హరిజన్ టీచరు వచ్చాడు. నా పుస్తకాలు చూచి ఆయన మహా ఆశ్చర్యచకితుడైపోయాడు. అసలు వాటిని ఎంత జాగ్రత్తగా వాడేవాడినో. ఆయనే నన్ను నెల్లూరులో చేరి చదవమని ప్రోత్సహించి మావాళ్ళు అధికంగా ఆశక్తులైతే, అన్నం తినకుండా నిరాహార దీక్ష చేయమని సలహా ఇచ్చాడు. అలా చేస్తే విధి లేక ఒకే సారి 7 వ తరగతిలో చేర్చారు. ఇదంతా ఎందుకంటే మనం చేసేదేమీ లేదు. అంతా దైవ ప్రేరితమే. మీరు చింతించవద్దు అని చెప్పేందుకే.

ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**అమ్మగారు సార్ విషయంలో తీసుకునే శ్రద్ధ శ్రీ సార్ సాధనకు దోహదం చేయటం గూర్చి సార్ మాటల్లో**

**OM**

గొలగమూడి

2-9-2005


పూజ్య గురు బంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి చి || సాయి కి శ్రీ స్వామి వారి కృప సదా ఉండాలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయటం. శ్రీ సాయినాధుడు సునాముఖి అనే ఆకు కషాయం త్రాగటం మిరియాలు నూరి కండ్లలో పెట్టు కోవటం మనకు తెలిసిందే. ఇవిగాక ఇంకెన్ని చేసారో మనకు తెలియదు. శ్రీ వెంకయ్య స్వామి వారు తెల్లగడ్డలు కాల్చి కాని ఉడక పెట్టి కాని తినే వారు. కరి వేపాకు పొడి, ధనియాల పొడి తినే వారు. అంత గొప్ప సిద్ధ పురుషులే శరీరాన్ని జాగ్రత్తగా వాడు కొంటున్నారు. ఇక మన మెంత జాగ్రత్తగా చూసుకోవాలో యోచించండి.

నా అనుభవం ఏమిటంటే నా శరీరం బాగా బలహీనమైతే కళ్ళ నీళ్ళు వస్తాయి. నాకు భయం గాను ఆందోళన గాను ఉంటుంది. ఈ లక్షణాలు నాలో కనిపించగానే మా వాళ్లు చాలా హుషారుగా ఆహారం పెట్టె విధంగా ప్రక్కన ఉంటుంది. చక్కని మజ్జిగ, పాలు బలవంతంగా తినిపిస్తుంది. ద్రాక్ష నెల్లూరు నుండి తెప్పించి తినకుంటే బలవంతంగా తినిపిస్తుంది. శరీరం కొంచం బలం పుంజుకుంటే నాకు కళ్ళ నీరు కారడం, భయము, ఆందోళనగా ఉండే లక్షణాలు పోతాయి. గనుక ఈ శరీరం చాలా తుచ్ఛమైనది, మాంసం, ఎముకలు ఇంతే గదా అని లక్ష చెప్పినా **మనం సాధన చేసి తరించే నావ అదే గనుక శరీరాన్ని చాలా జాగ్రత్తగా చూసు కోవాలి.** అతి వృష్టి, అనావృష్టి పనికి రాదు. రాజస, తమో గుణాలు ఆహారం వల్ల రావు. మనసు వల్లనే వస్తాయి. శ్రీకాళహస్తి స్వామి పచ్చి మాంసం తినే వాడు. క్రీస్తు కాని, మహమద్ గాని పచ్చి మాంసం తిన లేదా ? వారు తమో గుణంచే భ్రష్టులయ్యారా ? మనం **తినే సాత్విక ఆహారమే తగినంత** తినాలి. అది తినకుండా ఉంటే మీరు సాయి కి ఏమి సహాయం చేయ గలుగు తారు ?

మీ - పె. సు.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 | రూ॥ |
| 2 అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 | రూ॥ |
| 3 అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 | రూ॥ |
| 4 అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 | రూ॥ |
| 5 శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 | రూ॥ |
| 6 భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 | రూ॥ |
| 7 శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 | రూ॥ |
| 8 గురుస్తుతి | 7 | రూ॥ |
| 9 చూచి నేర్చుకో | 8 | రూ॥ |
| 10 శ్రీ మాస్టారుగారి బోధామృతం (వారు తెలిపిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 | రూ॥ |
| 11 శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 | రూ॥ |
| 12 శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 | రూ॥ |
| 13 శ్రీ బాపట్ల రంగమ్మబాబుగారి దివ్యచరితము | 8 | రూ॥ |
| 14 శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 | రూ॥ |
| 15 శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 | రూ॥ |
| 16 శ్రీ ఉగ్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 | రూ॥ |
| 17 శ్రీ పరోపా గారి జీవిత చరిత్ర | 2 | రూ॥ |
| 18 వార్తాలాపము | 150 | రూ॥ |
| 19 దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 | రూ॥ |
| 20 శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 | రూ॥ |
| 21 శ్రీ వెంకయ్యస్వామి అరతులు | 5 | రూ॥ |
| 22. శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 | రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని పచ్చి నిజాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర